# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 3 - నవంబర్ - 2024 : పేజీలు 8




## లింగనిర్ధారణ పరీక్షలు చేస్తుంటే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్




**అనంతపురం నవంబర్ 02 మనం న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో ఎక్కడైనా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతుంటే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలుపరిచే గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం శనివారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్వినోద్ కుమార్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గర్భస్థ లింగ పిండ నిర్ధారణ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పి.సి.పి.ఎన్. డి.టి. యాక్ట్ ప్రకారం జిల్లాలోని

మిగతా 2లో

## 2025 జనవరి 31 నాటికి జిల్లాలో గుర్తించబడిన దెబ్బతిన్న అన్ని ప్రాంతాలను పాట్ హోల్ రహితంగా మార్చబడుతుంది

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్
- పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి
- గుంతలు లేని రోడ్లు సాధనంగా ప్రభుత్వం ముందడుగు
- పుట్టపర్తి నియోజకవర్గంలో కోటి 48 లక్షలతో రోడ్ల నిర్మాణం



**కొత్తచెరువు, నవంబర్ 2 మనంన్యూస్ :** 2025 జనవరి 31 నాటికి జిల్లాలో గుర్తించబడిన దెబ్బతిన్న అన్ని ప్రాంతాలను పాట్ హోల్ రహితంగా మార్చబడుతుంది జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం కొత్త చెరువు మండల కేంద్రంలోని తలమర్ల రోడ్డు తిప్పాభట్లపల్లి వద్ద రూ. 25 లక్షల రూపాయలతో రోడ్డు పనులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి ప్రారంభించారు. అక్కడ జరిగిన కార్యక్రమంలోఆర్డీవో సువర్ణ, ఎమ్మార్వో నీలకంఠారెడ్డి, ఇంజనీర్ వన్నీరు స్వామి, తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవనీయులైన ముఖ్యమంత్రి నవంబర్ 2వ అనకాపల్లి జిల్లా వెన్నెల పాలెం లో "గుంటలు లేని రోడ్లు"

మిగతా 2లో

## బీసి బిడ్డల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం

- రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ
- పెనుకొండ బీసీ హాస్టల్ శాశ్వత భవన ప్రారంభం
- అధికారంలోకి రాగానే బీసీ హాస్టళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు మంజూరు చేసిన చంద్రబాబు
- 11 నెలల డైట్ బిల్లుల బకాయిలు కూడా చెల్లింపు
- రొద్దం-1 ఎంజేపీ స్కూల్‌కు రూ.22.50 కోట్లు మంజూరు
- పెనుకొండలో రూ.6 కోట్లతో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం





**పెనుకొండ నవంబర్ 2 మనంన్యూస్ :** 11 నెలల డైట్ బిల్లులు కూడా ఇవ్వని మూర్ఖుడు జగన్ అయితే అధికారంలోకి రాగానే బీసీ హాస్టళ్లు, రెసిడెన్సియళ్ల స్కూళ్ల మరమ్మతులకు రూ.20 కోట్ల బకాయిలు ఉన్న డైట్ బిల్లులను చెల్లించినఘనతసీఎం చంద్రబాబు నాయుడు దీనని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖామంత్రి సవితమ్మ కొనియాడారు. బీసీ బిడ్డలు అన్ని రంగాల్లోనూ రాణించాలని, వారి అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయమని అన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ కళాశాల హాస్టల్ శాశ్వత భవనాన్ని మంత్రి సవిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో బీసీ హాస్టళ్లను అన్న ఎన్టీఆర్ ప్రారంభిం చారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీ బిడ్డల చదువు కోసం మరింత ప్రాధాన్యతిస్తున్నారని బీసీ హాస్టళ్లను, రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నారన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో బీసీ హాస్టల్ ను ప్రైవేటు భవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇటీవల తనను కలిసి స్థానిక టీడీపీ నాయుకులు బీసీ హాస్టల్ విద్యార్థుల కష్టాలను తన దృష్టికి తీసుకొచ్చారన్నారు.తక్షణమే శాశ్వత వసతి కోసం కొన్ని భవనాలను పరిశీలించామని, పెనుకొండ ఐటీఐ కోసం మాజీ మంత్రి దివంగత పరిటాల రవి నిర్మించిన భవనం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆ భవనాన్ని పరిశీలించి చిన్న చిన్న మరమ్మతులు చేపట్టి బీసి విద్యార్థులకు శాశ్వత వసతి కలిగించేలా చర్యలు తీసుకున్నామన్నారు. చుట్టూ పచ్చదనం, సువిశాలమైన భవన సదుపాయం బీసీ బిడ్డలకు లభించిందన్నారు. నాణ్యమైన విద్యతో పాటు భోజనం కూడా అందిస్తున్నామని,

మిగతా 2లో

## గుంతలు లేని రహదారులు



- ఆర్.అండ్.బి రహదారులను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతాం
- జిల్లాలో మొత్తం 68 పనులకు రూ.19.7కోట్లు మొదటి విడతగా మంజూరు
- జనవరి 15వ తేదీలోపు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తికి చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

జిల్లాలో ఆర్.అండ్.బి రహదారులను గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం విడపనకల్లు మండలం ఆర్.కొట్టాల గ్రామం వద్ద విడపనకల్లు నుంచి గడేకల్లుకు వెళ్లే రోడ్డుకు సంబంధించి గుంతలు లేని రోడ్ నెట్ వర్క్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

మిగతా 2లో

**అనంతపురం, నవంబర్ 02 ( కలెక్టరేట్) మనంన్యూస్ :** గుంతలు లేని రోడ్ నెట్ వర్క్ కార్యక్రమానికి భూమి పూజ చేసి.. పచ్చజెండా ఊపి పనులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుంతలు లేని రహదారుల క్యాంపెయిన్ ని విడపనకల్లు మండలంలో ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో 8 నియోజకవర్గాలలో కూడా స్థానిక శాసనసభ్యులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని గుంతలు లేని రహదారుల క్యాంపెయిన్ ని మొదలు పెడుతున్నారన్నారు. జిల్లాలో

## ఉచిత గ్యాస్ సిలిండర్‌ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**డి. హిరేహాళ్ నవంబర్ 2 మనంన్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా ఉపాధ్యక్షులు నాగలి రాజు ఆధ్వర్యంలో ద్వీపం-2 పథకం కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం ద్వీపం-2 పథకాన్ని ప్రజ్వలన చేసి ప్రథకాన్ని ప్రారంభించి,విద్యార్థులచే ప్రార్థన గీతం పాడించి సభను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల్లోనే ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ భాగాలైన రెండు హామీలైన పెన్షన్ మరియు ఉచిత గ్యాస్ సిలిండర్లు దీపం-2 పథకం ద్వారా ప్రజలకు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని కొనియాడారు. మూడు పార్టీలు జతకట్టి ప్రజల ముందుకు వచ్చి

మిగతా 2లో

# గుంతలు లేని రహదారులు

మొత్తం 68 పనులకు 19.7 కోట్ల రూపాయలు మొదటి విడతగా మంజూ రయిందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మంజూరులు వస్తాయన్నారు. జనవరి 15వ తేదీలోపు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆర్.అండ్.బి రహదారులను గుంతలు లేని రహదారులుగా చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఎబివివిఎస్ శ్రీనివాస్, ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పిటిసి హనుమంతు, మండల కన్వీనర్ జి.మారయ్య, ఆర్.అండ్.బి ఎస్ఈ హరిప్రసాద్, ఈఈ రాజగోపాల్, మండల ప్రత్యేక అధికారి వెంకటస్వామి, తహసీల్దార్ సునీత భాయి, ఎంపీడీవో షకీలా భేగం, మండల నాయకులు బోయ హనుమంతు, భీమలింగ, రామాంజనేయులు, సర్పంచులు చంద్రశేఖర్, తిమ్మరాజు, తిప్పారెడ్డి, ఆశాలత, జయసింహ, జనార్ధన్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ పరీక్షలు చేస్తుంటే కఠిన చర్యలు

ప్రతి స్కాన్ సెంటర్ యజమాని చట్ట ప్రకారం నిర్వహించే విధంగా వైద్య ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఆడైనా, మగ అయినా ఒకటే అన్న విషయాన్ని ప్రజలందరికి తెలపాలన్నారు. గర్భిణీ స్త్రీలకు స్కాన్ మిషన్స్ ద్వారా కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్య పరిస్థితిని తెలుసు కోవడానికే తప్ప కడుపులో పెరుగుతున్నది ఆడ మగ అని తెలుసుకోవడానికి కాదన్నారు. ఇందుపై అవగాహన కల్పించాలన్నారు. ఏ స్కానింగ్ సెంటర్లో అయినా లింగ నిర్ధారణ చేస్తున్నట్లు తెలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే ఆడపిల్ల ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, సినిమా థియేటర్లు తదితర పబ్లిక్ ప్రాంతాల్లో ఈ చట్టంపై అవగాహన కలిగించాలన్నారు. ఇందుకు ప్రత్యేక ప్రణాళికను తయారు చేసి తగు చర్యలు చేపట్టాలన్నారు.సంబంధిత శాఖల అధికారులను కలుపుకొని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వి.సుజాత, న్యాయశాఖ అధికారిణి శ్రీమతి. శోభారాణి, డిఎస్పీ సయ్యద్ మహబూబ్ బాషా, ఆర్డిటి సంస్థ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ తాడేపల్లి దుర్గేశ్, మాస్ మీడియా అధికారి త్యాగరాజు,గంగాధర్ వేణుగోపాల్,లీగల్ అడ్వైజర్ ఆషారాణి, వెంకటేష్, శ్రీకాంత్, కిరణ్,షఫీ తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు రక్షణ కల్పించండి

- హర్షవర్ధన్ పై చేసిన ఆరోపణలు నిరాధారం
- మున్సిపల్ కమిషనర్ తో ఎమ్మార్పీఎస్ నాయకులు



అనంతపురం, నవంబర్ 2 మనంన్యూస్ : నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీ ఎస్ నాయ కులు శనివారం మున్సిపల్ కమిషనర్ కు విన్నవిం చారు. అభం శుభం తెలియని కొందరు కార్మికుల నిరక్షరాస్యతను పసిగట్టి మున్సిపాలిటీలోని ఒక కార్మిక సంఘం సంబంధించిన నాయకులు మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులుఆరోపించారు. కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని, చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇప్పిస్తామని, కోవిడ్ వర్కర్ల స్థానంలో దొడ్డి దారిలో ఉద్యోగం పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని, కార్యాలయంలో బుద్ధిగా పని చేసుకుంటున్న టెక్నికల్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతు న్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.నగరపాలకకమిషనర్కువినతిపత్రం సమర్పి ంచిన వారిలోఎమ్మార్పీఎస్ నాయకులు కె ఆర్ సురేష్, ఎం ఓబులేష్ ఉన్నారు.

### 2025 జనవరి 31 నాటికి జిల్లాలో గుర్తించబడిన దెబ్బతిన్న అన్ని ప్రాంతాలను

# పాట్ హోల్ రహితంగా మార్చబడుతుంది



అనే ప్రధాన మిషన్ను ప్రారంభిస్తున్నారు. ఈ మిషన్ ఆంధ్రప్రదేశ్ రోడ్లన్నింటిని గుంతలు లేకుండా చేయడానికి ఒక ప్రారంభం. ఆంధ్ర ప్రదేశ్లోని అన్ని రహదారులను గుంతలు లేకు ండా చేయాలనే ప్రతిష్టాత్మక లక్ష్యంతో ఈ ప్రచా రాన్ని మిషన్ మోడ్లో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు నుంచి శ్రీసత్య సాయి జిల్లా రోడ్లను పాట్ హోల్ రహితంగా చేయడానికి జిల్లా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయుచున్నామని పేర్కొన్నారు. సత్య సాయి జిల్లా డిపార్ట్మెంట్ అధికార పరిధిలో మొత్తం 2441.289 కి.మీ.ల రోడ్ నెట్వర్క్ కలిగి ఉంది.గుర్తించబడిన దెబ్బతిన్న స్ట్రెచ్ల మొత్తం పొడవు = 366.83 కి.మీ170.10 కిలోమీటర్ల మేర మరమ్మతు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 842.15 లక్షలు మంజూరు చేసింది, నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా మరమ్మతు పనులుప్రారంభంకా నున్నాయి. తెలిపారు. జిల్లాలో సమాంతరంగా రోడ్లు రిపేరు పనులు జరిగేలా కార్యనిర్వాహణ అమలు చేయుచున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత 300 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని మన జిల్లాకు 6 కోట్ల రూపాయలతో, పంచాయతీ రోడ్లు, మరియు ఆర్ అండ్ బి రోడ్లు, నేషనల్ హైవే నందు దెబ్బతిన్న రోడ్లు గుర్తించి , ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గుంతలు ఏర్పడ్డాయి. గుంతలు లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు, రాష్ట్రవ్యాప్తంగా రెండో విడతలు 600 కోట్ల రూపాయలు నిధులతో గుంతలు లేని రహదారుల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం తెలిపారు. జిల్లాలో వివిధ రోడ్లుబ్యాలెన్స్ డ్యామేజ్ పొడవు 196.73 కి.మీల కోసం ప్రతిపాదనలు 678.9 లక్షలకు సమర్పించబడ్డాయి, దీనికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్లకు కనీసం మట్టి కూడా వేయలేకపోయారని గుర్తు చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో కోటి 48 లక్షలతో రోడ్లు మరమ్మత్తుల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు అటు ప్రజల సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 20 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాలోని సత్యసాయి జిల్లాలో 2014లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో కియా అంతర్జాతీయ కార్ల పరిశ్రమ తీసుకు రావడంతో స్థానికంగా వేలాదిమంది నిరుద్యోగు లకు ఉపాధితోపాటు ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఈ ప్రాంతానికి దేశ విదేశాల నుంచి ఎంతోమంది పారిశ్రామిక వేత్తలు పరిశ్ర మలు ఏర్పాటు చేయడంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు వెనుకబడిన జిల్లా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో గుంతలు పడిన రోడ్లకు తట్టెడు మట్టి కూడా వేయలేని అసమర్థులని పేర్కొన్నారు. 2014లో తాను మంత్రిగా పుట్టపర్తి నియోజక వర్గం లో 71 కొత్త రహదారులు 51 కోట్లతో మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత పార్టీ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ సిలిండర్ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

తిరుగులేని తీర్పును చెప్పారని 164 స్థానాలు ప్రజలు ఇచ్చారని గుర్తు చేసారు.గత ఐదు సంవత్సరాలలో అరాచక పనులకు తిరుగులేని సమాధానం చెప్పి జగన్మోహన్ రెడ్డికి 11 సీట్లకే పరిమితం చేశారని ఆయన తెలిపారు ప్రజలు వ్యతిరేకంగా ఒక వ్యక్తి పరిపాలన చేస్తే ప్రజల ఆలోచనకు అభిప్రాయాలకు ప్రభుత్వం విలువ లేకపోతే నిదర్శనంగా రాయదుర్గం చరిత్ర ఆత్మకమైన తీర్పు చెప్పినారని రాయదుర్గం ఓటర్లు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అట్లాగే ఉమ్మడి కర్నూలు జిల్లాలో మనకు వచ్చినంత మెజార్టీ ఎమ్మెల్యే కి రాలేదంటూ మీరు అంతగా అభిమానం చూపారని కుల మతాలకు అతీతంగా అందరూ పెద్ద ఎత్తున ఇక్కడున్న రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆశీర్వదించాలని కాబట్టి మేము అధికారంలో రాగలిగామంటే మీ అందరి ఆశీర్వాదం కచ్చితంగా మీరు ఏవైతే మా నుంచి కోరుకుంటున్నారు ఇంకా నాలుగు కార్యక్రమాలు చేయాలని రైతులకు డబ్బులు ఇవ్వాలని ప్రతి స్కూలుకు పోయి ఆడా పాపలు మగపిల్లలు అయినా సంవత్సరానికి 15000 తల్లికి వందనం పేరుతో ఇస్తామని చెప్పారు ఇద్దరు పిల్లలు నా ముగ్గురు పిల్లలున్న ఇస్తామని నాలుగు నలుగురున్న 15000 రూపాయలు ఇస్తామన్నారు త్వరలోనే ఉచిత ఆర్టీసీ బస్సు మహిళలందరికీ ప్రయాణం చేసే వెసులుబాటును కల్పించబోతున్నామని ఇవే కాకుండా శ్రీనిధి కింద మహిళలకు డబ్బులు ఇవ్వబోతున్నామని ఇవన్నీ ఎలక్షన్లో చెప్పిన విధంగా మాట తప్పని మడమ తిప్పని నాయకుడు చెప్పిన మాట చెప్పిన విధంగా చేస్తున్న ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలియజేశారు ఒక సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వబడును అని అలాగే ఒక గ్యాస్ సిలిండర్ కు 869 రూపాయలు చెల్లిస్తే 48 గంటల్లోపు ప్రతి ఒక్కరి ఖాతాలో డబ్బులు జమ చేయబడుతుందని ఆయన తెలియజేశారు 2014 నుంచి 19 మధ్యన మనం చేసిన అభివృద్ధి అక్కడ జూనియర్ కాలేజ్ వచ్చిందని పాఠశాలలు వచ్చిందని అన్ని ఏ కార్యక్రమం జరిగిన మనమే చేశామని కచ్చితంగా వీటన్నిటికీ శాశ్వత భవన నిర్మాణం మంచి భవనాలు అత్యాధునికమైన సదుపాయాలు మరియు పిల్లల చదువుకునేందుకుఏర్పాటు చేస్తామని మీరందరూ చల్లగా ఉంటేనే చంద్రబాబు నాయుడు సంతోషపెడతారు కాబట్టి మీరందరూ మళ్ళీ మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ గెలవాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ప్రజలు సంతోషంగా ఉండాలి ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగలి రాజు మండల కన్వీనర్ హనుమంతు రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ కాజులూరు మోహన్ రెడ్డి మాజీ ఎంపీపీ పుష్పావతి సర్పంచ్ లక్ష్మి జెడ్పిటిసి హసీనా భాను ఎంపీటీసీ గంగాధర మొండి మల్లికార్జున సర్పంచ్ దొనెప్ప కళ్లెం తిప్పేస్వామి సర్పంచ్ రుద్రేశ్ ఓబులాపురం తాయప్ప గోవిందు తిమ్మయ్యస్టోర్ సీనా ఓబులాపురం తాయప్ప బిస్సేబసప్ప బిబిఆర్ కోటే బసవ మల్లనగుడి నాయకులు ఉమేష్ దుర్గాప్ప సిద్ధాపురం రాజశేఖర్ చర్లపల్లి మళ్ళీ గౌడ బోయ నాగ కనిగిరి వన్నూరు స్వామి మాకాని నల్లయ్య మాకాని బసవరాజు గంటా వెంకటేశులు గంటా హనుమంతు సునీల్ కుమార్తిమ్మాపురంబొజ్జప్ప నాగలాపురం మరి స్వామితదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం

విద్యా ర్థులంతా మెరుగైన ఫలితాలు తీసుకురాలని మంత్రి సవితమ్మ అభిలషించారు. రొద్దం-1 ఎంజేపీ స్కూల్ కు రూ.22.50 కోట్లు మంజూరు : నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు అని కబుర్లు చెప్పిన జగన్ రెడ్డి అన్ని హాస్టళ్లను గాలి కొదిలేశారని మంత్రి సవిత మండిపడ్డారు. కనీసం బల్బులు, పగిలిపోయిన కుళాయి ట్యాప్ లను మార్చుకోడానికి మరమ్మతు నిధులివ్వలేదన్నారు. 11 నెలల డైట్ బిల్లు కూడా ఇవ్వని మూరు?దు జగన్ అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి హాస్టళ్ల దుస్థితిని తీసుకెళ్లామన్నారు. తక్షణ మరమ్మతులకు రూ.10 కోట్లు కావాలని కోరగా, రూ.20 కోట్లను సీఎం చంద్రబాబు మంజూరు చేశారని కొనియాడారు. బీసీ బిడ్డల పట్ల తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. డైట్ బిల్లులు సైతం ఆగస్టు వరకు సీఎం చంద్రబాబు క్లియర్ చేశారన్నారు. పెనుకొండ నియోజక వర్గంలోని రొద్దం-1 ఎంజేపీ స్కూళ్ల కోసం రూ.22.50 కోట్లను మంజూరు చేశారన్నారు. త్వరలో సోమందేపల్లి బాలిక రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించనున్నామని మంత్రి వెల్లడించారు. పెనుకొండలో ఉన్న బీసీ బాలిక వసతి గృహానికి సైతం త్వరలో మరమ్మతులు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.రూ.6 కోట్లతో టీటీడీ కళ్యాణమండపం నిర్మాణం : పెనుకొండలో టీటీడీ కళ్యాణమండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రూ.6 కోట్లతో ఈ కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.కార్యక్రమంలోఆర్డీవోఆనంద్ కుమార్ టీడీపీ నాయకులు, బీసీ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం నవంబర్ 02 మనంన్యూస్ :** నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చే కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ అనే కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రధాన రహదారులపై రు.2.90 కోట్లతో ఈ గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా సహాయ, సహకారాలు అందించాలని ఆయన కోరారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ పాట్ హోల్ ఫ్రీ ఏపీ' కార్యక్రమం భాగంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని సిఎన్బి ఫంక్షన్ హాల్ వద్ద స్వయంగా ప్రారంభించారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో రోడ్లు ప్రజలకు నరకాన్ని చూపించాయంటూ, ఈ పరిస్థితిని మార్చడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.860 కోట్లు కేటాయించి నట్లు ఆయన చెప్పారు. వచ్చే జనవరి నాటికి రాష్ట్రంలో ఏ రహదారిపైనా గుంతలు కనిపించకుండా చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తోంద న్నారు. కనుక అధికారులు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. ఇలాంటి కార్యక్ర మాలు మరిన్ని చేపడతామనిమంత్రితెలియజేశారు. కార్యక్రమంలో జనసేనరాష్ట్రప్రధానకార్యదర్శిచిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్,పార్టీ నాయకులు, ఆర్.అండ్. బి. అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

**ధర్మవరం నవంబర్ 02 మనంన్యూస్ :** హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 4 నుండి 16వ తేదీ వరకు చెన్నైలో జరుగనున్న 14వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హాకీ జట్టుకు ధర్మవరం హాకీ క్రీడాకారులు హరీష్, వెంకటేష్ నాయక్, రాజేష్ లు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ హాకీ అసోషియేషన్ వైస్ ప్రెసిడెంట్ బందనాథం సూర్యప్రకాష్ తెలిపారు. గత జూన్ నెలలో ధర్మవరంలో జరిగిన 14వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల టోర్నమెంట్లో శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జట్టు రెండవ స్థానం సాధించడం జరిగినది. అందులో ప్రతిభ కనబరిచిన ముగ్గురు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు.అలాగే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు కోచ్‌గా శ్రీ సత్యసాయి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ హాకీ కోచ్ ధర్మవరంకు చెందిన ఎస్. హస్సేన్ వ్యవహరించనున్నారు. ఎంపికైన క్రీడాకారులకు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా హాకీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి బంధనాథం సూర్య ప్రకాష్, అసోషి యేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్,అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు బీ.వీ.శ్రీనివాసులు,ఉపాధ్యక్షులుఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్ , మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చంద్రశేఖర్,డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , సీనియర్ క్రీడాకారులు ఊకా రాఘవేంద్ర, అమునుద్దీన్, కిరణ్ తదితరులు అభినందనలు తెలియజేశారు.



## చంద్రుని కృషి...మంత్రి హామీ : ఫలించిన రైతుల కన్నీటి గాధ

**సోమందేపల్లి టౌన్ నవంబర్ 2 మనంన్యూస్ :** సుమారు పదేళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. మేజర్ పంచాయతీ సోమందేపల్లిచెరువు కట్ట కింద సుమారు 500 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. దశాబ్ద కాల క్రితం రైతుల పొలాల మధ్యలో హంద్రీనీవా కాలవను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే కాలువ గట్టుకు ఒకవైపున భూములకు మాత్రమే నీటి సౌకర్యం లభించేది. మరోవైపు సుమారు 300 ఎకరాలకు మీరు లభ్యమయ్యేది కాదు.నాటి నుండి రైతులు ఆ భూములలో పంటలు వేయడం సాధ్యపడక మిన్నకుండిపోయారు. ఈనే పద్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు కాలువ తెగిపోవడంతో వర్షపు నీరు



పొలాలలో నిండిపోయి వేసిన పంటలు మునిగిపోయాయి.దీంతో సమస్యను రైతులు మంత్రి సవిత దృష్టికి తీసుకురావడం జరిగింది. గత నెల అక్టోబర్ 28న మంత్రి సవితమ్మ సోమందేపల్లి చెరువుకట్టు ప్రాంతంలో ఉన్న పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రతిపాదికన మరమ్మతు పనులు చేపట్టాలనిసూచించారు. రైతు సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో హిందూపురం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్ తీవ్రంగా కృషి చేశారు. అందులో భాగంగా మంత్రి ఆదేశాలతో శనివారం హంద్రీ నీవా కాలువకు సంబంధించి పైపులను కాలువ వద్దకు చేర్చడం జరిగింది. ఈ పైపులు ఏర్పాటుతో రైతుల పంట పొలాలకు ఇరువైపులా నీరు అందేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. రైతు కన్నీటి కష్టాలు తీర్చడానికి కృషిచేసిన చంద్రశేఖర్, టౌన్ అధ్యక్షులు వద్దే సూరి కి రైతులు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. సత్వరమే రైతుల సమస్యను తీర్చడానికి నడుం బిగించిన మంత్రి సవితమ్మను పలువురు అభినందించడం జరిగింది.

## విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ



**అనంతపురం,నవంబర్ 2 మనంన్యూస్ :**విద్యార్థి దశ నుంచి క్రమశిక్షణతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని విజిలెన్స్ అండ్ ఎంఫోర్సు మెంట్ డిప్యూటీ ఎస్పీ నాగభూషణం అన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి వై.బి.పి.టి.ఏ.ప్రసాద్ ఆదేశాల మేరకు వారోత్సవాలు నిర్వహించారు. అనంతపురము జిల్లా కేంద్రం లో గల కె ఎస్ ఎన్ డిగ్రీ కాలేజీ నందు శనివారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. సదస్సు నందు విద్యార్థులకు విజిలెన్స్ డిప్యూటీ ఎస్పీ నాగభూషణం విజిలెన్స్ అంశాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది మరియు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీఐ యస్. జమాల్ బాషా , కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ రంగయ్య , పొలిటికల్ సైన్స్ హెడ్ రామాంజనేయులు, కామర్స్ వింగ్ హెడ్ ధనలక్ష్మీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**బెలుగుప్ప నవంబర్ 2 మనంన్యూస్:** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు రవితేజ అనే విద్యార్థి ఎంపికైనట్లు గుండ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి తెలిపారు. గుండ్లపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవేంద్ర మాట్లాడుతూ శుక్రవారం రోజు అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీల్లో 8వ తరగతి చదువుతున్న రవితేజ అనే విద్యార్థి గెలుపొందడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విద్యార్థి త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని గుండ్లపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులైన గోవర్ధన్, గిరిధర్, నాగభూషణం, షాజహాన్, రామ్మోహన్ రెడ్డి తదితరులు ఆ విద్యార్థిని అభినందించారు.



## క్యాంపర్ కార్మికులు సేఫ్

- ప్రాణాలు ముఖ్యం.. ఖర్చు కాదు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**సింగనమల , నవంబర్ 02: మనంన్యూస్ :** సింగనమల మండల పరిధి లోని లోలూరు వద్దనున్న సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో అస్వస్థతకు గురైన కార్మికులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరామర్శించారు. శుక్రవారం క్యాంపర్ పరిశ్రమలో వెల్డింగ్ పనిచేస్తుండగా అస్వస్థతకు గురైన కార్మికులను శనివారం ఆయన పరామర్శించారు. ప్రమాదం జరిగిన వెంటనే కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి పరిశ్రమ యాజమాన్యం తరలించారు. చికిత్స పొందుతున్న బాధితుల కుటుంబీకులు ఆందోళనలో ఉండగా కలెక్టర్ వెళ్లి వారిని ఓదార్చారు. కార్మికులు ఎలాంటి భయాందోళనకు చెందాల్సిన అవసరం లేదని, ఎలాంటి ఆందోళన పడవద్దని వారికి భరోసా ఇచ్చారు. చికిత్స గురించి ఎలాంటి ఆందోళన వద్దు.. యాజమాన్యం, ఖర్చు భరించి ఉత్తమ చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు.

## చాపట్లలో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**రాప్తాడు, నవంబరు 2, మనంన్యూస్:** రాప్తాడు మండలం మరూరు గ్రామ పంచాయతీ చాపట్ల గ్రామంలో తారు రోడ్డు నిర్మాణానికి స్థానిక తెలుగుదేశంపార్టీనాయకులుభూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారం భించారు. తెలుగుదేశం పార్టీ రాప్తాడు మండలం ఇన్చార్జి ధర్మవరపు మురళి, కన్వీనర్ కొండప్ప,ప్రధానకార్యదర్శిశ్రీనివాసులుమాట్లాడుతూ చాపట్ల నుంచి మరూరు గ్రామం వరకు ఆర్ అండ్ బి నిధులు దాదాపు ఒకటిన్నర కోటి రూపాయలతో తారు రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి అయితే స్థానికులకు సౌకర్యంకలుగుతుందన్నారు.గ్రామంలో పరిటాల రవీంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో రక్షితమంచినీటిప్లాంటునుప్రారంభించారు.కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాల్,కేశవ, వెంకటేష్, వీరనారప్ప, సూరి కదిరప్ప,నారాయణ స్వామి, డీలర్ నాగరాజు, నరేష్, ముత్యాలప్ప, ఈ ఓఆర్డీవో ఆనంద ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ శైలజ, వీఆర్వో రవి స్థానికులు పాల్గొన్నారు.

## వైభవంగా గోవర్ధనగిరి పూజ

దామోదర్ కార్తీక దీపోత్సవం

**హిందూపురం టౌన్ నవంబర్ 2 మనంన్యూస్ :** హిందూపురం పట్టణంలో వున్న ఇస్కాన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి ధర్మశాల సత్రంలో అంగ రంగ వైభవంగా విశేష పూజలు నిర్వహించారు. వైభవంగా గోవర్ధనగిరి పూజ దామోదర్ కార్తీక దీపోత్సవం జరిగింది. హిందూపురం ఇస్కాన్ ఇన్చార్జ్ శ్రీ కృష్ణ మాధవదాస్ ప్రభు భక్తులందరికీ హిందూపురం ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో హరేకృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే అనుసరణ కావించి ప్రవచనములు చేశారు.భక్తులకు ప్రసాద వితరణ కావించారు.ఈ కార్యక్రమంలో పాము శెట్టి శేఖర్ ,కౌన్సిలర్ జయరాములు, మంచాల రూపమారుతి, సురువు రామాంజనేయులు, నామాల రవి, డిసి రఘునాథ్ ,ప్రసన్న, కిషోర్, సుధాకర్ , పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు శుభాకాంక్షలు

– ఎమ్మెల్యే టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు



**మడకశిర, నవంబర్ 02,మనంన్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానములు బోర్డు పాలకమండలి నూతన చైర్మన్ బిఆర్ నాయుడును శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో మడకశిర ఎమ్మెల్యే, టిటిడి సభ్యులు ఎంఎస్ రాజు మర్యాదపూర్వకంగా కలసి శాలువాకప్పి పూల బొకేనందించి శుభాకాంక్షలు తెలియజేసారు.చైర్మన్ ఎమ్మెల్యేలు ఒకరికినొకరు అలింగనం చేసుకుని వివిధ పలు అంశాలుపట్ల వారు మనసువిప్పి మాట్లాడుకున్నారు.

## గుడిబండ చేపల చెరువు బహిరంగ వేలంపాట వాయిదా

– కార్యదర్శి ప్రకాష్



**గుడిబండ, నవంబర్ 02,మనంన్యూస్:** గుడిబండ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయిన గుడిబండ చేపలచెరువు వేలంపాటకు శనివారం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సర్వం సిద్ధం చేయగ 7మంది వేలంపాటలో పాల్గొనేందుకు రూ 10 చొప్పున డిపాజిట్ కూడా చేసారు.స్థానికఇఓఆర్డి నాగరాజు నాయక్ సమక్షంలో కార్యదర్శి ఆర్. ప్రకాష్ వేలం పాట ప్రారంభించారు. చేపల చెరువు వేలం పాట ద్వారా రూ 1-50 లక్షలు నిరయించగా ఎవరు ఆసక్తి చూపకపోవడంతో ఆఖరికి రూ 80వేలకు తగ్గించినప్పటికివేలం పాట పాడే డిపాజిట్ దారులు ఒక్కరు కూడా ముందుకు రాకపోవడంతో వేలంపాటను వాయిదా వేస్తున్నట్లు ఇఓఆర్డి, కార్యదర్శిలు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తదుపరి వేలంపాట తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామన్నది ప్రత్రికలు ద్వారా, గ్రామాల్లో దండోరా వేయించి ముందస్తు సమాచారం అందిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేలంపాటలోపాల్గొన్న డిపాజిట్ దారులు, పాత్రికేయులు,ప్రజలు పాల్గొన్నారు.

## సజావుగా అమరాపురం మండల సర్వసభ్యుల సమావేశం

– అభివృద్ధి సంక్షేమంపట్ల వివరించిన అధికారులు

**అమరాపురం, నవంబర్ 02,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం మండల సర్వసభ్యుల సమావేశం సజావుగా జరిగింది.స్థానిక మండల పరిషత్ సమావేశ భవనం నందు ఎంపిపి వాల్మీకి ఈరన్న అధ్యక్షతన జరిగిన సమా వేశంనకు జడ్పీటీసీ స్వారక్క, ఎంపీటీసీ సభ్యులు, తదితర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. ఎంపీడీఓరామారావుసమావేశంఎజెండానుచదివివినిపించారు.ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వారివారి శాఖల పరిధిలోని అంశాలను సభలో వినిపించారు. గ్రామాలలో నెలకున్న వివిధ సమస్యలను ఎంపీటీసీలు సబాదృష్టికి తీసుకొచ్చి చర్చించారు. వాటి పరిష్కరానికిసంబంధిత శాఖల అధికారులు స్పందిస్తూ సమస్యల పరిష్కరానికి చర్యలుతీసుకుంటామనితెలిపారు.ఈకార్యక్రమంలోకోఅప్షన్‌సభ్యులు, మండలంలోనిఅన్నిశాఖలకుసంబందించినఅధికారులు,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




## టీడీపీ సభ్యత్వ నమోదులో వంద శాతం నమోదు చేద్దాం

– పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలుపుదాం – టీడీపీ కార్యకర్తల సంక్షేమమే చంద్రన్న ధ్యేయం

– టీడీపీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన నియోజవర్గ బూత్ ఇన్‌ఛార్జ్‌లతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి నవంబర్ 02 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని 100% నమోదు చేసేలా బూత్ స్థాయి ఇన్ ఛార్జ్ లు పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు .పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోనీ టిడిపి క్లస్టర్ బూత్ గ్రామస్థాయి ఇన్చార్జిలతో టిడిపి సభ్యత్వం పై ఎమ్మెల్యేలతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సభ్యత్వం ఉన్నవారికి పార్టీలో గాని ప్రభుత్వంలో గాని ప్రాధాన్యత ఉంటుందన్నారు 100 రూపాయల సభ్యత్వంతో కార్యకర్తకు ఐదు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం పార్టీ అధిష్టానం కల్పించిందన్నారు. ఎవరైతే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందుతారో అలాంటి వారికి భవిష్యత్తులో అన్ని విధాలుగా ప్రాధాన్యత కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందేలా చూడాలన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని అత్యధికంగా 65 లక్షల మంది కార్యకర్తలు ఉన్న ప్రాంతీయ పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీనే అన్నారు. వింటే క్రమశిక్షణకు మారుపేరని పేర్కొన్నారు .టీడీపీలో ఎంతో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉన్నారని వారు పార్టీకి చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. పార్టీ నిర్వహించిన ముఖ్య కార్యక్రమాలతో పాటు పార్టీ అధినేత ముఖ్య నేతలు విచ్చేసిన కార్యక్రమానికి టిడిపి సభ్యత్వం ఉన్న కార్యకర్తకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని ఐదు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందవచ్చునని అన్నారు. అమృతం ఉన్నవారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతను ఇస్తామన్నారు అదేవిధంగా సభ్యత ఉన్న కార్యకర్త ఏదైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబంలో ఉన్న పిల్లలకు పార్టీ పరంగా విద్యతోపాటు కొంత ఆర్థిక సాయం కూడా పొందే అవకాశం ఉంటుందన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అలాగే పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు క్లస్టర్ బూత్ గ్రామ కమిటీ ఇన్చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ టీచర్ల సీనియారిటీ, వేకెన్సీలలో నెలకొన్న అసంబద్ధాలను తొలగించండి

– ఎస్టీయూ సంఘం నాయకులు



**అనంతపురం, నవంబర్ 02, మనంన్యూస్ :** జరుగుతున్న మున్సిపల్ టీచర్ల ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా సీనియారిటీ, వేకెన్సీలలో నెలకొన్న అసంబద్ధాలను తొలగించాలని ఎస్టీయూ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు జిల్లా విద్యాశాఖ సూపరిండెంట్ ఆదినారాయణకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు, అనంతపురం నగరపాలక సంస్థ పనిచేయుచున్న ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను విడివిడిగా విడుదల చేశారని, సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను ఉపాధ్యాయులు ఇదివరకే సమర్పించడం జరిగిందని వాటిని పరిశీలించి అందరినీ సీనియార్టీ జాబితాలో వారి వారి అర్హతల మేరకు పొందుపరచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నెల 2021 సంవత్సరం రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అనంతపురం వారు పదోన్నతులు చేతకడం జరిగినదని తర్వాత ఏర్పడిన ఖాళీలను రోస్టర్ ప్రకారం పదోన్నతుల ద్వారా బత్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెలలో పదవి విరమణ చేయబోవు, హెచ్‌ఎంలుగా పదోన్నతి పొందే వారి ఖాళీలను కూడా పరిగణలోకి తీసుకొని మున్సిపాలిటీల్లో ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకారమే ఎలాంటి జాప్యం జరగకుండా నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం ఫోర్స్‌లో ఉన్న జీవోల ప్రకారం పదోన్నతులు కల్పిస్తూ రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాల యందు గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ పోస్టును పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీకి రాసిన పోస్టులను, రోస్టర్ పాయింట్లను గతంలో ఆర్డిఎంఏ వద్ద ఉన్న రికార్డులో సరిచూసుకోవాలని తెలిపారు. ఎస్టీయూ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలు తర్వాత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పుర పాలక నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతులు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ జాబితాపై ఉన్న అభ్యంతరాలను పరిశీలించి పకడ్బందీగా పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన వారు పక్క జిల్లాకు బదిలీ అయిన వారిని సీనియారిటీ జాబితా నుండి తొలగించి అర్హులకు జాబితాలో పొందుపరచాలని తెలిపారు. అభ్యంతరాలను కూలంకుషంగా పరిశీలించినమీదటనే తుది జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## లండన్ బుక్ ఆఫ్ ప్రపంచ రికార్డులో ప్రభంజనం సృష్టించబోతున్న చైతన్య ఆణిముత్యాలు



**అనంతపురం, నవంబర్ 02, మనంన్యూస్ :** అనంతపురం జిల్లా శ్రీ చైతన్య సీబీఎస్‌ఈ పాఠశాలలోని ప్రైమరీ విద్యార్థులు ప్రపంచ రికార్డు సృష్టించ బోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు అనంతపురం జిల్లాలో అత్యధికంగా మాస్టర్ మైండ్స్ ప్రోగ్రాంలో 22మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు. కోఆర్డినేటర్ ద్వారా ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. నవంబర్ 6న మ్యాథమెటిక్స్ 668 ఫార్ములాలను ప్రపంచ రికార్డులో మొదటిసారిగా అనంతపురం జిల్లా శ్రీ చైతన్య పాఠశాల నుంచి పాల్గొనడం సంతోషంగా ఉందని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. విద్యార్థులలో మేధాశక్తి పెంపొందించడానికి 2017లో దేశాలు దాటి రాజధానులను, 2021లో రసాయనాలు వాటి శాస్త్రీయ నామాలను, 2023లో నూరునిమిషాలలోనూరు మ్యాథమెటిక్స్ టేబుల్స్‌కు సంబంధించిన ప్రపంచ రికార్డు సాధించామని, ఈ సంవత్సరం 668 ఫార్ములాలకు సంబంధించిన ప్రపంచ రికార్డు కోసం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని శ్రీ చైతన్య సీబీఎస్సీ పాఠశాల ప్రైమరీ కోఆర్డినేటర్స్‌సౌజన్య,రోజారాణి తెలిపారు. సంవత్సరకాలంపాటుఉపాధ్యాయులుఅందించిన శిక్షణలో పూర్తిచేసుకుని విద్యార్థులు సిద్ధంగా ఉండడం ఆనందకరమనివైస్ ప్రిన్సిపల్ కరిముల్లా తెలిపారు. శిక్షణనుఅందించినఅధ్యాపకులకు పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# గుంతల రహిత రోడ్లు మడకశిరగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం



– టిడిపి ఇంచార్జి తిప్పేస్వామి

**మడకశిర, నవంబర్ 02,మనంన్యూస్:** గుంతల రహిత ఏపీ రోడ్లు మడకశిరగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి ఇంచార్జి తిప్పేస్వామి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మడకశిర పట్టణం వైబి హళ్లి రోడ్డు గుంతల మయం కావడంతో శనివారం కూటమి ఆధ్వర్యంలో నాయకులు గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఇంచార్జి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో అభివృద్ధిని పడకేసి రోడ్లన్నీ గుంతల మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడం విషయం తెల్సిందే నన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్లలో గుంతలు లేకుండా కూటమి ప్రభుత్వంలో 2025 జనవరి లోపల రాష్ట్రవ్యాప్తంగా గుంతలు లేకుండా చేయాలని ఉద్దేశంతోనే మడకశిరలో గుంతలుపూడ్చేకార్యక్రమాన్నిమొదలుపెట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్అండ్బిఅసిస్టెంట్ఇంజనీర్నరసింహమూర్తి,మండలకన్వీనర్లు లక్ష్మీ నారాయణ,దాసిరెడ్డి,కౌన్సిలర్ఉమాశంకర్,తదితరులు,టిడిపిక్లస్టర్ ఇంచార్జిలు. నాగరాజు,నరేష్కన్నా,రఘురాం,మాజీకౌన్సిలర్లునాగరాజు,డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, తెలుగుయువతతిమ్మరాజు,బాబు,గంగాధర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడిని పరామర్శ...

– టిడిపి యువ నాయకులు పచ్చా అశోక్

**గోరంట్ల,నవంబర్ 02 మనంన్యూస్ :** గోరంట్ల మండలం లోని కమ్మ వారిపల్లి పంచాయతి యరయ్యగారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త,మరియు స్నేహితుడు గొల్ల శ్రీరాములు గత ఆరునెలల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని తన స్వగృహానికి వచ్చాడని తెలుసుకొని వెల్లి అన్ని రకాలుగా అండగా ఉంటామని, తాత్కాలిక ఖర్చుల నిమిత్తం10వేలరూపాయలుఆర్థిక సాయం అందించారు,అలాగే మంత్రి సవిత దృష్టికి కూడా తీసుకెల్లి ప్రభుత్వంనుంచిఆదుకుంటామనిభరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పచ్చా అశోక్, గుమయ్యగారి పల్లి అనుమోలు హరి, వృషభ,యర్యయ్యగారిపల్లి నేసే జయరాం, కురుభ సురేష్, నేసే గంగాధర్, గొల్ల నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందికుంట

భారీగా తరలివచ్చిన టిడిపి నేతలు కార్యకర్తలు






**తనకల్లు, నవంబర్ 02 (మనంన్యూస్):** తనకల్లు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పలు అభివృద్ధి కార్యక్ర మాలుశంకుస్థాపనచేసిన నియోజకవర్గ శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మరియు జిల్లా టిడిపిఅధ్యక్షులుఅంజనప్ప తనకల్లు మం డలం బాలసముద్రం పంచాయితీలో అమడుగూరు రోడ్డు చెక్ పోస్టు వద్ద నుంచి కంచరవారిపల్లి వరకు రోడ్డు గుంతలు పూడిసే కార్యక్రమంలో భాగంగా శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గుంతలు లేని రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయ డం జరిగింది. కందికుంట మాట్లాడుతూ రాష్ట్రం లో గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ కోసం రోడ్డు గుంతలు మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటుచేయడంతోసౌకర్యంగా తమ గమ్యస్థా నాలు చేరుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు అంజన్నప్ప, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, జిల్లా టిడిపిబీసీసెల్ఉపాధ్యక్షుడుసోంపాలెంనాగభూషణం, క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున,ఆర్అండ్బిఅధికారులుడిఇజెఈకాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు, మల్లెపూల రవి జనసేన కొట్టి కుమార్ గిరిధర్ నాయుడు, సర్పంచ్ మూడే కాంతమ్మ, శ్రీధర్ రెడ్డి, వార్డు నెంబర్ దాము వేణుగోపాల్ నాయుడు, తెలుగు యువత నాయకులు వాల్మీకి అశోక్ సోంపాల్ అఖిల్ కిషోర్, కుమార్ గౌడ్ పులి కంటి నరసింహులు, కోరే గణేష్ మధుకర్ నాయుడు, చెక్కవారిపల్లి కిష్టప్ప వెంకటనారాయణ, రవీందర్ రెడ్డి ఎస్సీ సెల్ చిన్నప్ప బీసీ సెల్ కోర్ మహేష్,ఉత్తన్ననాయక్,రామాంజనేయులురెడ్డి,శ్రీరాములునాయక్, మహబూబ్బాషా శివరాము, హరినాయక్, చంద్రప్ప, రమణ,వెంకటేష్, వెంకట రమణ, తిమ్మరాజు, శ్రీనివాసులు, శివ రాజు, గంగులప్ప. భారీ ఎత్తున పాల్గొన్నారు.

# యువతకు కౌన్సిలింగ్...

8 మంది పై కేసు నమోదు – ఎస్సై రమేష్ బాబు



**సోమందేపల్లి టౌన్ నవంబరు2 మనంన్యూస్ :** పాఠశాలల దగ్గర అల్లరి చిల్లరగా తిరుగుతూ విద్యార్థుల పట్ల ఆమానుషంగ ప్రవర్తిస్తున్నారు అన్న వైనంపై పలువురు యువకులకు ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. పెనుగొండ డిఎస్పి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పాఠశాలల చుట్టుపక్కల అనుమానితులుగా తిరుగుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఆస్కారం ఉన్న దృష్ట్యా పలువురు యువతను సోమందేపల్లి పోలీస్ స్టేషన్కు సోమవారం సాయంత్రం తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. వీరులో కొంతమంది ప్రతిరోజు పాఠశాల చుట్టూ తిరుగుతున్నారన్న సమాచారం పక్కగా ఉండడంతో ఎనిమిది మంది పై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక మీదట పాఠశాలల వద్ద గట్టిగా నిఘ వ్యవస్థనుఏర్పాటుచేస్తామనిమునుముందు పాఠశాలల వద్ద ఎవరైనా కనిపిస్తే వారిపై క్రిమినల్ కేసులు బనాయిస్తామనిహెచ్చరించారు. హోటల్ యజమానులకు కౌన్సెలింగ్.... మండలంలో గల హోటల్లు టీ స్టాల్ యజమానులకు సోమవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ బాబు కౌన్సిలింగ్ ఇచ్చారు. సోమవారం నుండి ప్రతిరోజు ఇకమీదట రాత్రి పదిన్నర గంటల వరకు మాత్రమే హోటల్లు డాబాలు నడపాలని సూచించారు. పోలీసుల హెచ్చరికలను పెడ చెవిన పెట్టి రాత్రి పదిన్నర తర్వాత కూడా హోటల్లు నడిపినఎడలవారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతేగాక ప్రతి హోటల్ నిర్వాహకుడు వారం రోజుల లోపలమూడుసీసీకెమెరాలు బయట లోపల ఏర్పాటుచేసుకోవాలన్నారు. హోటల్లో మద్యం సేవించడంనేరమన్నారు. పోలీసులు హెచ్చరికలను ప్రతి ఒక్కరూగుర్తుంచుకోవాలన్నారు.



## టీటీడీ నూతన ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన పరిటాల శ్రీరామ్



**ధర్మవరం నవంబర్ 02 మనంన్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానము బోర్డు నూతన ఛైర్మన్‌గా నియమింపబడిన బి.ఆర్.నాయుడును శనివారం ధర్మవరంటిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ బి. ఆర్. నాయుడు హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం మరింత అభివృద్ధి చెందగలదని ఆశిస్తున్నామన్నారు. నూతన పాలకమండలి వారు భక్తాదులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన నూతన ఛైర్మెన్ బి.ఆర్ నాయుడు మాట్లాడుతూ ఈ చైర్మన్ పదవి తనకు వెంకటేశ్వర స్వామి ఇచ్చిన వరప్రసాదంగా భావించి అభివృద్ధికి పాటుపడతామన్నారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే విధంగా తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప

జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి నారాయణ



**పుట్టపర్తి నవంబర్ 2 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాల యలో జిల్లా ఎస్పీ రత్న ను మర్యాదపూర్వకంగా సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప మరియు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిసామకోటిఆదినారాయణమర్యాదపూర్వకంగాకలిసారు. ఈ సందర్భంగావారుఎస్పీనిశాలువాతోసన్మానించిదీపావళిశుభాకాంక్షలు తెలియజేశారు

## టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడుని కలిసిన అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం నవంబర్ 02 మనంన్యూస్ ప్రతినిధి :** తిరుమల–తిరుపతి దేవస్థానం బోర్డు నూతన ఛైర్మెన్ బి.అర్. నాయుడును శనివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని టీవీ–5 కార్యాలయానికి వెళ్లి టి.టి.డి ఛైర్మెన్ నాయుడిని కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఒక ఉన్నతమైన వ్యక్తికి టీటీడీ ఛైర్మన్‌గా అవకాశం లభించడం సంతోషదాయక మన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను నూతన ఛైర్మెన్ బిఆర్ నాయుడు సరి చేస్తారన్నారు. అదేవిదంగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజును కూడా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఎం.ఎస్. రాజుకు టీటీడీలో చోటు దక్కడం ఆనందంగా ఉందన్నారు.



# వాల్టా...పల్టా...!

■ బోర్లు ఫుల్.. అనుమతులు నిల్ ■ అమలు కాని వాల్టా చట్టం ■ ప్రేక్షక పాత్రలో అధికారులు ■ పర్యావరణానికి ముప్పు



**ముదిగుబ్బ నవంబర్ 2, మనంన్యూస్ :** భూగర్భ జలాలు, పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వం 2004లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ఏపీవాల్టా అనే చట్టాన్ని ప్రవేశపెట్టింది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంతోపాటు భూగర్భ జలాలు అడుగంటుకు పోకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా వాల్టా చట్టాన్ని రూపొందించింది. వచ్చిన చెట్లు కొట్టడానికి, వ్యవసాయ బావులు, ఇళ్లకు, బోర్లు తవ్వుకునేందుకు సరైన కారణాలు చూపుతూ ముందస్తు అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అయితే ముదిగుబ్బ మండలంలో వాల్టా చట్టం మాత్రం అమలు కావడం లేదన్నఆరోపణలువినిపిస్తున్నాయి. వ్యవసాయానికి, తాగునీటికిబోర్లు అవసరమైనప్పుడు అలాగే అలాగే పచ్చని చెట్లు కొట్టేందుకు ముందస్తు అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది. సంబంధిత తహసిల్దార్ అనుమతి ఇచ్చిన తర్వాతే బోర్లు తవ్వడం గానీ, చెట్టు కొట్టడం గానీ చేయాలి. అలా ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి ఇలాంటి చర్యలకు పాల్పడితే అది చట్టరీత్యా నేరంగా పరిగణించబడు ఎతుంది. అలాంటిది ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా కొందరు అక్రమార్కులు ఎక్కడపడితే అక్కడ బోర్లు వేసి పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. అంతేకాకుండావాల్టాచట్టం నిబంధనల ప్రకారం ఒక బోరు బావికి మరొక బోరు బావికి కనీసం 100 మీటర్ల వ్యత్యాసం ఉండేలా ఈ చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఇలా ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తూ వంట చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని పోయారన్న నిందలనుసంబంధిత అధికారులు మూటకట్టుకుం టున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్థాయి అధికారులు చొరవ తీసుకొని వాల్టా చట్టం అమల్లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## గుంతల రహిత రోడ్ల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ



**పెనుకొండ నవంబర్ 2 మనంన్యూస్** : గత 5 ఏళ్ళుగా వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుంతలుగా మారిన రోడ్లను బాగుచేసే ప్రారంభ కార్యక్ర మంలో భాగంగా పెనుకొండ మండల పరిధిలో ని తిమ్మాపురం గ్రామం వద్ద రోడ్ల గుంతలు పూడ్చే పనులను అధికారులు, ఎన్.డి.ఏ నాయకులు కార్యకర్తలతో కలసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగామంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మత్తులకు826కోట్లు రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంజూరు చేశారని, పెనుకొండ నియోజక వర్గంలో పలుచోట్ల సుమారు రూ.85 లక్షల రూపాయలు నిధులు కేటాయించారని సంక్షేమం అభివృద్ధి సమానంగా తీసుకెళ్తున్నామని,గత ప్రభుత్వంలో రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఎక్కడ చూసినా గుంతలు దర్శనం ఇస్తున్నాయని కనీసం తట్టెడు మట్టి కూడా పోసిన పాపానపోలేదని మంత్రి తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలు పరిష్కారానికే గ్రామసభలు

డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి



**ఆమడగూరు, నవంబర్ 2 మనంన్యూస్** : భూ సమస్యలు పరిష్కారానికే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్ పీఎం లు ఉండే రైతులు గ్రామసభలుకు హాజరై భూ సమస్యలు పరిష్కరించుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కసముద్రం రెవెన్యూ గ్రామంలో రీ సర్వే పూర్తయిన రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. ఈ గ్రామ సభలు ప్రతి ఒక్క రైతుకు తమ భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ గ్రామ సభలు ఎంతో దోహదపడతాయన్నారు. మండలంలో ఈనెల 18 నుంచి నవంబర్ రెండో తేదీ వరకు రి సర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించ కోవాల్సిందిగా ఆయన రైతులను కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, వీఆర్వో హరి నాథ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## నేడు గోరంట్లలో మంత్రి ఎస్ సవిత పర్యటన..

**గోరంట్ల,నవంబర్02 మనంన్యూస్** : నేడు ఆదివారం మధ్యాహ్నం 03:00 గంటలకు గోరంట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులతో జరిగే సమావేశానికి మంత్రి ఎస్ సవితమ్మ హాజరవుతున్నట్లు మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు, ఈ సమావేశానికి మండలం లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ,క్లస్టర్ ,యూనిట్, బూత్ ఇంచార్జిలు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు,డీలర్‌లు,యానిమేటర్లుతప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు,ప్రతి ఒక్కరూ హాజరై మంత్రి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## సరిహద్దు పోలీస్ స్టేషన్లలో నేరాల నియంత్రణకు అన్ని జాగ్రత్తలు తీసుకోండి

– జిల్లా ఎస్పీ..వి.రత్న..




**పుట్టపర్తి నవంబర్ 02 మనంన్యూస్ :** జిల్లాలో ఉన్న బార్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అన్ని నేరాల నియంత్రణ కట్టడికి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి.రత్న( ఐపీఎస్) ఆదేశించారు. జిల్లా ఎస్పీ చాంబర్లో బోర్డర్ పోలీస్ స్టేషన్లో సిఐలు ఎస్ఎస్ఓలతోబోర్డర్ పోలీస్ స్టేషన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జూమ్ కాన్ఫరెన్స్లో జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారుక్రైమ్ రివ్యూ నిర్వహించారు. ఇలాంటి , నేరాలు, నమోదవుతున్నాయి వాటి పురోగతి పై రివ్యూ చేశారు. అదేవిధంగా సిబ్బంది యొక్క పనితీరు స్టేషనులకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రైమ్ రేట్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని, బార్డర్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాలు జరగకుండా గట్టి నిగా పెట్టాలన్నారు. ప్రధానంగా జూదం గంజాయి, అక్రమ లిక్కర్ కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సర్కిల్ పరిధిలో ఫ్యాక్షన్గ్రామాలుఅక్కడ నెలకొన్నటువంటి పరిస్థితు లను తెలుసుకోవాలన్నారు. మహిళా పోలీసులను తరచూ గ్రామాలకు సందర్శించి ప్రజలకుఅవగాహనకల్పించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. బార్డర్‌పరిధిలో పూర్తిగా నేరాల కట్టడికి అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్లో ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి డిసిఆర్‌బిసిఐ శ్రీనివాసులు, సోషల్ మీడియా సిఐ తిమ్మారెడ్డి, ఆర్ ఐ వలి పాల్గొన్నారు.

## భోగేశ్వర దేవాలయం రోడ్డును పరీక్షిస్తున్న ఈవో వార్డు ప్రధాన కార్యదర్శి శివా



**పామిడి నవంబర్ 2 మనంన్యూస్ :** స్థానిక పంచాయితీ పరిధిలో గల ఇన్నేళ్లు నిరీక్షణ ఎదురుచూస్తున్న మురికి కాలువ లేకుండా చేయాలని వార్డు ఇంఛార్జి శివ చెప్పిన మాట కేవలం ఎందరి మనసులని కలచి వేసి మనకు ఎంతమంది చేయూతనివ్వలని పంచాయితీ సెక్రటరీ గోపాల్ కి వర్డులోని ప్రజలు అభినందనలు తెలిపారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న ఎస్సై

**డి.హీరేహాల్ నవంబర్2 మనంన్యూస్** : మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ శివారులో హలుకుంది గ్రామానికి చెందిన వన్నూరు స్వామి యొక్క జెసిబి మరియు ఒక ట్రిప్పర్ అక్రమంగా మట్టిని కర్ణాటకలోని హలుకుంది గ్రామానికి మట్టిని తరలిస్తుండగా రెండు వాహనాలను పట్టుకుని తదుపరులు చర్యలునిమిత్తంమైన్స్ అండ్ జువాలజీ డిపార్ట్మెంట్కు పంపించడం జరిగిందని స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలియపరిచారు.



## పెళ్లికి హాజరైన వైయ్యస్సార్ సీపీ నాయకులు

**చిలమత్తూరు, నవంబర్ 2, మనంన్యూస్ :** మండల పరిధిలోని చాగలేరు గ్రామానికి చెందిన వైయ్యస్సార్ సీపీ అభిమాన కుటుంబాలకు చెందిన పెళ్లి కార్యక్రమానికి నియోజక వర్గ ఇన్చార్జ్ దీపికమ్మ భర్త వేణురెడ్డి, ఎంపీపీ పురుషోత్తమరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బాగేపల్లి రామకృష్ణ పంక్షన్ హాల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వేణురెడ్డి, పురుషోత్తమరెడ్డి కొత్త జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిథున్ టెక్నాలజీ అధినేతలు భాస్కర్ రెడ్డి, బాలాజీరెడ్డి, సర్పంచ్ జయశంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, సోమగట్ట లక్ష్మీపతిరెడ్డి, భరత్ ల్యాబ్ రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బిరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ అమరనాథ్, దిలీప్, అశోక్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**ఆలూరు సాంబ శివారెడ్డి – రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేత**



**సింగనమల నవంబర్ 2 మనంన్యూస్ :** పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. శింగనమల మండలం నిదనవాడ గ్రామంలో ఎంపీటీసీ సునీతమ్మ భర్త వైఎస్ఆర్సిపి నాయకుడు యం. రామాంజనేయులు గత కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ... తన వంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆలూరు సాంబశివారెడ్డి అందజేశారు. అనంతరం పార్టీ కార్యకర్త ప్రతాప్ రెడ్డి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీ రామ్ రెడ్డి కంచిరెడ్డి కోటేశ్వర్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి అమరేంద్ర రెడ్డి వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణకు ఆహ్వానం..



**పెనుకొండ నవంబర్ 2 మనంన్యూస్** : పెనుకొండ పట్టణంలోని మాజీ మంత్రి శంకర్‌నారాయణ కార్యాలయంలో అనంతపురం జిల్లా గుంత కల్లు పట్టణం నందు నవంబర్ 24వ తేదీన కనకదాస విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణకు గుంతకల్లు కురువ సంఘం నాయకులు ఆహ్వానించారు.

# విద్యుత్ కళా భారతి లో జరిగే అవినీతిని అరికట్టండి

**– కోట్లు గడించిన నిర్వాహకుడు – టెండర్ల ద్వారా నిర్వహణ నిర్వహించాలి – విద్యుత్ శాఖ జూనియర్ అసిస్టెంట్ ఇబ్రహీం ఖలీల్..**



**అనంతపురం నవంబర్ 2, మనంన్యూస్ :** అనంతపురం నగరం గుత్తి రోడ్డులో గల విద్యుత్ కళాభారతి ఫంక్షన్ హాల్‌లో భారీ అవినీతి జరుగుతోందని దీని నిర్వహణ టెండర్ల ద్వారా నిర్వహించి మార్పు చేయాలని విద్యుత్ శాఖ జూనియర్ అసిస్టెం ట్ఇబ్రహీం ఖలీల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ కలభారత నిర్వాహకుడు గత12సంవత్స రాలుగా ఫంక్షన్‌హాల్‌ను పర్యవేక్ష కుడిగా ఉంటూ కోట్లు గడిచాడని అన్నింటిలోనూ కమిషన్లు దండుకుంటూ, దొంగ లెక్కలు చూపుతూ ఏడాదికి కొన్ని లక్షలు మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ఇతనిపై గతంలో కూడా అనేక ఆరోపణలు రావడం జరిగిందనివీటిని అధికా రులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలో ఉంటూ పార్టీ నేతల ప్రభావం తో కోట్లు గడించాడ న్నారు. అనంతపురం విద్యుత్ కళా భారతిని టెండర్ల రూపంలో నిర్వహణకు ఇస్తే మరింత ఆదాయం వచ్చి, విద్యుత్ శాఖ ఆస్తులు పెరిగేఅవకాశంఉందన్నారు. ఈవిషయంకలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వెంటనే విద్యుత్ కళాభారత నిర్వహణ సమస్యను పరిష్క రించాలని లేకుంటే ట్రేడ్ యూనియన్ తోపాటు ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# బాధిత కార్మికులకు ఉత్తమ వైద్య చికిత్సలు అందిస్తున్నాం

**ఎలాంటి ఆందోళన వద్దు.. – సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో తప్పులు జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం – కిమ్స్ సవేరా ఆస్పత్రిలో గాయపడిన కార్మికులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**



**అనంతపురం, నవంబర్ 02 మనంన్యూస్ ప్రతినిధి :** సింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్దనున్న సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో ప్రమాదం జరిగి అస్వస్థత గురైన కార్మికులు అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, శనివారం చికిత్స పొందుతున్న బాధిత కార్మికులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరామర్శించారు. కిమ్స్ సవేరాలో చికిత్స పొందుతున్న అనంతపురం సాయి నగర్ కు చెందిన నాగేంద్ర ప్రసాద్, కృష్ణ, లక్ష్మీనారాయణ, సారయ్య, హరినాథ్ బాబులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులు భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స గురించి ఎలాంటి ఆందోళన వద్దన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం నుంచి చికిత్సకు అయ్యే ఖర్చు భరించి ఉత్తమ వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. మొత్తం చికిత్స పూర్తయ్యే వరకు ఆస్పత్రిలోనే ఉండాలని, ఖర్చు గురించి ఎలాంటి ఆలోచన వద్దని వారికి ధైర్యం అందించారు. అనంతరం బాధిత కార్మికుల కుటుంబ సభ్యులతో మాట్లాడి కార్మికులకు నాణ్యమైన చికిత్సలు అందిస్తామని జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు. బాధితులకు ఏ అవయవం నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని ఉదయం 10, సాయంత్రం 4:30 గంటలకు కుటుంబ సభ్యులకు వైద్య చికిత్సల వివరాలు అందించాలన్నారు. ఎలాంటి సమస్యలున్నా శింగనమల తహసీల్దార్ ఫోన్ నెంబర్ 9493188823 కు ఫోన్ చేయవచ్చున్నారు. ఎటువంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్దనున్న సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో శుక్రవారం ఉదయం 9 గంటలకు 12 అడుగుల లోతులో ఉన్న ఒక రియాక్టర్ లో వెల్డింగ్ పనులు చేసేందుకు ఇద్దరు కిందకి దిగారన్నారు. వారు వెనక్కి రాలేదని తనిఖీ చేసేందుకు ఇంకా ఇద్దరు కిందికి వెళ్లారన్నారు. వారిని తనిఖీ చేసేందుకు మరో ఇద్దరు దిగగా, మొత్తం 6 మంది వెళ్లడం జరిగిందన్నారు. ఎవరూ తిరిగి రాకపోయేసరికి చివరిగా వెళ్లిన అతను చూసి వారిని బయటకు తీసుకురాగా, అందులో ఇద్దరు అపస్మారక స్థితికి చేరుకున్నారన్నారు. ఒకరిద్దరు వెళ్లిపోయారని, తర్వాత వారికి ఊపిరితిత్తుల సమస్య వచ్చిందని రిపోర్ట్ చేయడం జరిగిందన్నారు. వెంటనే సప్తగిరి క్యాంపర్ యాజమాన్యం వారు దాదాపు 10:15 గంటలకు అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రికి ఆరుగురిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 6 మందిలో మధ్యాహ్నానికి ఒకరు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారన్నారు. నాగేంద్ర ప్రసాద్, కృష్ణ, లక్ష్మీనారాయణ, సారయ్య, హరినాథ్ బాబులు ఐదుగురు ప్రస్తుతానికి సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. అందులో ఇద్దరు ఐసీయూలో ఉంటే, మరో ముగ్గురిని సాధారణ వార్డుకు మార్చడం జరిగిందన్నారు. ప్రాథమికంగా వెల్డింగ్ చేయడం వలన పొగ కంటైనర్ లో చేరుకొని దానిని వారు పీల్చుకోవడం వలన కార్బన్మోనాక్సైడ్ పాయిజనింగ్ లేదా ఇన్హలైషనల్ పాయిజనింగ్ అని వారికి వైద్యులు చికిత్సలు అందిస్తున్నారన్నారు. బాధితుల ఐదుగురిని తాము పరామర్శించడం జరిగిందన్నారు. బాధితుల కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడడం జరిగిందని తెలిపారు. కుటుంబ సభ్యులు, డాక్టర్లను కూర్చోబెట్టి అన్ని పరిస్థితులు, ఏం జరిగింది, 24 గంటల్లో ఎలాంటి చికిత్సలు అందించారు, ప్రస్తుతానికి పరిస్థితి ఎలా ఉంది అనేది వారికి తెలియజేయడం జరిగింద న్నారు. కుటుంబ సభ్యులు వారికున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారన్నారు. ప్రస్తుతానికి ఎవరికీ కూడా ప్రాణహాని లేదన్నారు. సాధారణ వార్డులో ఉన్న ముగ్గురిని పరిశీలనలో పెట్టి తర్వాత డిశ్చార్జ్ చేయడం జరుగుతుంద న్నారు. ఐసీయూలో ఉన్న ఇద్దరినీ సాయంత్రం వరకు తనిఖీ చేసి రెండు, మూడు రోజుల్లో డిస్చార్జ్ చేస్తారన్నారు. సంఘటన సమాచారం తెలిసిన వెంటనే టెలిఫోన్ ద్వారా యాజమాన్యం, తహసిల్దార్, డీ.ఎం.అండ్. హెచ్.ఓ, ఆర్డిఓ, సవేరా సూపరింటెండెంట్ తో మాట్లాడి బాధిత కార్మికులకు ఉత్తమ చికిత్సలు అందించాలని తాను, జిల్లా ఎస్పీ నిరంతరం సమన్వయం చేయడం జరిగిందన్నారు. స్థానిక డిఎస్పి, సీఐ, అధికారులందరూ మొదట బాధితులకు చికిత్సలు అందించడంపై ప్రాధాన్యత ఇచ్చి ఆస్పత్రి వద్ద ఉన్నారన్నారు. రాత్రంతా తహసిల్దార్, డీఎం.అండ్.హెచ్ఓలు అస్పత్రి లోనే ఉన్నారన్నారు. సప్తగిరి క్యాంపర్ పరిశ్రమను జూలై 23 తేదీ మధ్యాహ్నం మూడు గంటలకి జిఎం డిఐసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, లేబర్, ఫైర్ సర్వీసెస్, ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఫ్యాక్టరీస్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి నివేదిక కూడా అందించారన్నారు. అక్కడ ఏమీ ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని వారు నివేదిక అందించలేదన్నారు. జిల్లా అగ్నిమాపకఅధికారి ఈ ఏడాది మార్చి 18న అగ్నిమాపక శాఖ డీజీ నుంచి కూడా ఫైర్ ఎన్ఓసి రావడం జరిగిందన్నారు., అందులో కూడా ఏమి ఇబ్బందికరమైన పరిస్థితి లేదన్నారు. తహసిల్దార్ ఇచ్చిన ప్రాథమిక నివేదికను చూస్తే రియాక్టర్ లోకి దిగి పరికరాలను నిర్వహించాలంటే సేఫ్టీ ఆఫీసర్ ఉండాలని, సేఫ్టీ అధికారితో క్లియరెన్స్ తీసుకొని రియాక్టర్ లోకి దిగి పని చేయాలన్నారు., అది జరిగిందా లేదా అనేది చూడాలని, అలాగే వెల్డింగ్ చేసేప్పుడు ఉత్పాదకమైన పరికరాలు కానీ, ఎవరు సూపర్వైజ్ చేశారు, అది జరిగిందా లేదా అనేది బాధితులు ఐదుగురితో స్టేట్మెంట్ కూడా అధికారులు తీసుకున్నారన్నారు. అధికారులు వెళ్లి సరైన నివేదిక అందిస్తారన్నారు. అందులో తప్పులు కనబడితే ఖచ్చితంగా బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యాజమాన్యం వారితో మాట్లాడితే వర్క్ మెన్ వెల్ఫేర్ పాలసీ కూడా తమకి ఉందని,మొత్తం చికిత్స ఉచితంగా ఇస్తూ ఎటువంటి ఖర్చు బాధితులపై పడకుండాచూసుకోవడం జరుగుతుందని చెప్పారన్నారు. బాధితులు కోలుకున్న తర్వాత వారికి అవసరమైన మందులు కూడా అందించడం జరుగుతుం దన్నారు.



కుటుంబ సభ్యులతో తాము అందుబాటులో ఉం టామని, వారందరికీ సింగనమల మండల తహసీల్దార్ ఫోన్ నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. తర్వాత కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా వారిని ఆదుకుంటామన్నారు.. ఆయా శాఖల అధికారులు పరిశ్రమకు వెళ్లి పరిశీలన చేస్తారని, సంఘటన జరిగిన 48 గంటలలోపు నివేదిక తమకు వస్తుందన్నారు. మొదటి 24 గంటలు బాధితులకు చికిత్స అందించడంపై దృష్టి పెట్టడం జరుగుతుంద న్నారు., బాధితులకు ఉత్తమ వైద్య చికిత్సలు అందిస్తున్నా మన్నారు. ప్రమాదం నుంచి అందరూ బయటపడ్డారని, ఎక్కడ బయటకు పంపించకుండా ఇక్కడే కార్మికులు కోలుకోవడం జరిగిందన్నారు. అధికారులు వెళ్లి పరిశ్రమను పరిశీలన చేస్తారని, స్థానిక సమస్యలు ఉంటే తహసీల్దారు సమగ్ర నివేదికను అందిస్తారన్నారు. ఇంకా లోతుకు వెళ్లి పరిశీలన చేసి తప్పులు ఉంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తాను, జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి బాధితులకు ఉత్తమ చికిత్సలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామ న్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై నాలుగు గంటలకు ఒకసారి ఎప్పటికప్పుడు బులిటెన్‌నివిడుదలచేయాలని అధికారులను ఆదేశించా మన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓడా.సుజాత,జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్లు బ్రహ్మయ్య, హరికుమార్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీధర్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, కిమ్స్ సవేరా సూపరింటెండెంట్ హబీబ్ రాజా, క్రిటికల్ కేర్ డాక్టర్లు రవిశంకర్, చంద్రశేఖర్, సీఈవో పీఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.